'ఈసీఐఎల్' కేంద్రాలకు డయాలసిస్ యంత్రాల వితరణ

కుషాయిగూడ: సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) కొంపెల్లా లయన్స్ డయాలసిస్ కేంద్రాలకు 6 డయాలసిస్ యంత్రాలను అందజేసింది. చర్లపల్లిలోని కొంపెల్లా లయన్స్ డయాలసిస్ సెంటర్‌లో ఈసీఐఎల్ సీఎస్ఆర్ బృందంతో కలిసి డయాలసిస్ సెంటర్ చైర్మన్ లయన్ కె.హరీష్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యసాయం అందించాలనే సంకల్పంతో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. కేవలం రూ.1300లకే డయాలసిస్ సేవలు అందించనున్నట్లు చెప్పారు. లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ ఇన్నారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణమూర్తి, రెడ్డప్పరెడ్డి, అమ్మన్నశాస్త్రులు, డాక్టర్ లక్ష్మీమూర్తి, ఈసీఐఎల్ డైరెక్టర్ టెక్నికల్ డాక్టర్ అనీశ్‌కుమార్, మురళీధర్, వేణుబాబు తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



బోడుప్పల్: బోడుప్పల్ 15వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్‌చార్జి సిగురు రేణుకారవి కుమార్ శ్రీమహాలక్ష్మినగర్ కాలనీలో సీతా రామాంజనేయ ఆలయ నిర్మాణానికి ఆదివారం రూ.1,00,116 విరాళం అందజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధుల అభ్యర్థన మేరకు ఈ విరాళం అందజేసినట్లు ప్రకటించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు ఆర్థికసాయం చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

అలరించిన కూచిపూడి ప్రదర్శన



ఉప్పల్ మినీ శిల్పారామంలో ప్రదర్శనలో కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆదివారం అలరించాయి. డా. వినీలరావు శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కళాకారులు శాన్వి, పూరివ్యక, వివేక, సమ్రితి, గీతికాశ్రీ, నిశిత నందిని, శిరీష, చందన, గౌతమి తదితరులు ప్రదర్శనతో మెప్పించారు.

భారతి సిమెంట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



మేడిపల్లి: శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ విశ్వం విహార్‌కాలనీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో రాములోరి కల్యాణం వైభవంగా జరిగింది. భారతి సిమెంట్, సవేర ఏజెన్సీస్ మేడిపల్లి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భారతి సిమెంట్ యాజమాన్యం సతీష్‌రాజ్, కరుణాకరణ్, చీఫ్ మేనేజర్ సునీల్, రామకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ బద్రి, మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదం

అల్వాల్: ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడతాయని నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ కార్యాలయం ఎదురుగా వాయుపురిలో ఆదివారం 'సోలిస్ ఐ కేర్' ఆసుపత్రి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆసుపత్రి డైరెక్టర్ భార్గవ తులసిరామ్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కుషాయిగూడ ఎస్సై సాయిలు, కాసం మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, మహేష్, విజేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, విజయలక్ష్మి, గజేంద్ర, మోహన్, లక్ష్మీనీరజ, సుజిత్, ముఖేష్, సూర్య, శ్రీకాంత్, విక్రమ్, ఆంజనేయులు, కోటి తదితరులున్నారు.

కుషాయిగూడ: బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కుషాయిగూడ ఏసీపీ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. ఈసీఐఎల్‌లోని సోలిస్ కంటి ఆసుపత్రి చైర్మన్ నందనంపాటి రామాంజనేయులు సోలిస్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎస్సై సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం..కమనీయం

● వైభవంగా శ్రీరామనవమి వేడుకలు ● పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, నాయకులు ● పలుచోట్ల ఊరేగింపు, అన్నదానాలు

మేడ్చల్ నియోజకవర్గవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు, కాలనీల్లో వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అభిజిత్ లగ్నంలో శ్రీ రామచంద్రమూర్తి సీతమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు. ఈ ఘట్టాన్ని తిలకించిన భక్తులు పులకించిపోయారు. ఎంపీ, ఎమ్మెల్యే నాయకులు పాల్గొన్నారు.అలాగే పలుచోట్ల స్వామివారి ఊరేగింపు.. అన్నదానాలు చేపట్టారు.

– మేడ్చల్ జోన్ బృందం



మేడ్చల్‌లో సీతారాముల ఊరేగింపులో మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు



దమ్మాయిగూడలో..



ఘట్‌కేసర్‌లో స్వామివారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, అంజిరెడ్డి



ఉత్సవమూర్తులు



కీసరగుట్ట ఆలయం ..



దమ్మాయిగూడలో ..



ఘనాపూర్‌లో మాజీ చైర్ పర్సన్ పావనీజంగయ్య, మహేశ్‌గౌడ్



గుండ్లపోచంపల్లిలో సీతారాముల కల్యాణంలో ఎంపీ ఈటల రాజేందర్





కీసరలో కల్యాణోత్సవం, పాల్గొన్న భక్తులు



నాగారంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి..

ప్రపంచంతోనే దేశం పోటీ



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న చిత్తారి యాదవ్, అరుణ్‌కుమార్

ఘట్‌కేసర్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతో భారతదేశం ప్రపంచంతోనే పోటీ పడుతోందని గట్టు మైసమ్మ ఆలయ చైర్మన్ చిత్తారి యాదవ్ అన్నారు. ప్రబుద్ధ భారత్ బాధ్యుడు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుల చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దాసు, శ్రీనివాసరావు, రాధి, నర్సింగ్‌రావు, రాందాస్, గట్టయ్య, నారాయణ, సత్యం రమేశ్, నర్సింగం, అంజయ్య, జగదీశ్, శ్రీరామ్, గణేశ్, కృష్ణంరాజు, విష్ణు, ప్రవీణ్, అఖిల సాయిచరణ్, లలిత్, దత్తు పాల్గొన్నారు.

దర్గా దర్శనానికి వచ్చి..

స్నానానికి చెరువులో దిగి వ్యక్తి గల్లంతు



కాకూర్ చెరువులో మృతదేహం కోసం గాలిస్తున్న డీఆర్ఎఫ్ బృందాలు

జవహర్‌నగర్: స్నానం చేసేందుకు చెరువులో దిగిన ఓ వ్యక్తి గల్లంతైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫలక్‌నామాకు చెందిన మహ్మద్ గౌస్ (35), భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి శనివారం కాకూర్ దర్గా దైవ దర్శనానికి వచ్చారు. స్నానం చేసేందుకు అక్కడే ఉన్న చెరువులోకి దిగడంతో లోతు తెలియక ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. వెంటనే జవహర్‌నగర్ పోలీసులకు సమాచారం అందించగా వారు డీఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక సిబ్బందితో గాలించినా కలిసి గాలించినా ఫలితం లేకుండా పోయింది. మృతదేహం కోసం గాలింపు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

18 మంది అరెస్ట్, రూ. 4 లక్షలు స్వాధీనం

మేడ్చల్ రూరల్: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి, జూదారులు, భారీ ఎత్తున నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు, విశ్వసనీయ సమాచారం మేరకు.. మేడ్చల్ మున్సిపాలిటీ పూడూర్ గ్రామ శివార్‌లోని సంఘి శ్రీనివాస్ రావు ఫామ్ హౌస్‌లో పేకాడుతున్నట్లు సమాచారం అందుకున్న మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు శనివారం అర్ధరాత్రి ఫాంహౌస్‌పై దాడులు చేసి పేకాడుతున్న 18 మంది అదుపులోకి తీసుకుని వారి నుంచి 16 సెల్‌ఫోన్లు, రూ.4 లక్షల నగదు, కార్లతో పాటు భారీ ఎత్తున మద్యం స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో నగరానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉన్నట్లు సమాచారం. ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిని మేడ్చల్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా పట్టుబడిన వారు రాజకీయ నాయకుల సన్నిహితులు, బడాబాబులు అవ్వడంతో మేడ్చల్ పోలీసులకు పలువురు తాజా, మాజీ ఎమ్మెల్యేలు ఫోన్లు చేసినట్లు సమాచారం. దీంతో పోలీసులు ఆదివారం ఉదయాన్నే వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి



గ్రాడ్యుయేషన్ డేలో అధ్యాపకులు, విద్యార్థులు

కీసర: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని కీసర మహాత్మాజ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ మేడ్చల్, హైదరాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వనజాత అన్నారు. కళాశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సొసైటీ కార్యదర్శి సైదులు మార్గదర్శనంలో కాగ్నిజెంట్ సంస్థ సహకారంతో తమ కళాశాల విద్యార్థులకు ఎంప్లాయబిలిటీ స్కిల్స్ శిక్షణ ఇప్పించామన్నారు.

శిక్షణలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు వరలక్ష్మి, సనా, నాగలక్ష్మి, కాగ్నిజెంట్ ఔట్రీట్ టీమ్ నిర్వాహకులు సోహిని, బాలప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం

ఓల్డ్ బోయిన్‌పల్లి: స్కూల్, క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ సభ్యుడు మృతి చెందడంతో అతని కుటుంబానికి యూనియన్ సభ్యులతో పాటు కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. ఓల్డ్ బోయిన్‌పల్లిలో నివాసం ఉండే మురళి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతను మృతి చెందడంతో డ్రైవర్స్ యూనియన్ స్వామి కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కార్పొరేటర్ డ్రైవర్ మురళి భార్య మాలతీకి రూ. 10 వేలు, డ్రైవర్స్ యూనియన్ సభ్యులు రూ. 16 వేలు కలిపి రూ. 26 వేలను బీఆర్ఎస్ నాయకుడు మల్లేష్‌యాదవ్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ నాయకులు రాజేష్, నాగరాజు, ప్రశాంత్, రాజేష్, నవీన్, రితీష్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

దుండిగల్: భౌరంపేట ప్రభుత్వ పాఠశాలలో చదివే తాను ఈ స్థాయికి వచ్చానని బీజేపీ జిల్లా కన్వీనర్, పాఠశాల పూర్వ విద్యార్థి ఎస్.మల్లారెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేటలోని ప్రభుత్వ పాఠశాల వార్షిక వేడుకలను శనివారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. బౌరంపేట సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత ఈ పాఠశాలను 10వ తరగతికి అప్‌గ్రేడ్ చేయించానన్నారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డి, నాయకులు జంగారెడ్డి, పీసరి కష్టారెడ్డి, గోనె మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను కట్టండహో..!

● ఈనెల 30లోగా ముందస్తుగా చెల్లించినవారికి 5 శాతం డిస్కౌంట్
● శివారు పురపాలక సంఘాల్లో అవగాహనకు అధికారుల చర్యలు



సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని మున్సిపాలిటీల్లో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీని పురపాలక శాఖ ప్రకటించింది. జిల్లాలో నిజాంపేట, బోడుప్పల్, పీర్జాదిగూడ, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ నగర పాలక సంస్థలతో పాటు మేడ్చల్, గుండ్లపోచంపల్లి, దుండిగల్, కొంపెల్లి, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి బకాయిలు లేని వారు ఈనెల 30లోగా పన్ను చెల్లిస్తేనే ఈ రాయితీ వర్తించనున్నది. పురపాలికల్లో ఈసారి బకాయిలు భారీగా వసూలు కావడంతో పెద్ద సంఖ్యలో ఇంటి యజమానులు రాయితీకి అర్హత పొందారు.

గత ఆర్థిక సంవత్సరంలో..

గత ఆర్థిక సంవత్సరం (2024–25) మార్చి 31న ముగిసింది. వారం ముందు 90 శాతం వడ్డీ రాయితీ ఇవ్వడంతో బకాయిదారులు పన్ను చెల్లించేందుకు ముందుకొచ్చారు. పుర సిబ్బంది, ఉద్యోగులు పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతో పన్నులు వసూళ్లు అయ్యాయి. జిల్లాలో నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో రూ.198.45 కోట్లు వసూలు కావాల్సి ఉండగా, చివరి రోజు వరకు రూ.163.08 కోట్లు మాత్రమే వసూలు చేశారు.

5 శాతం రాయితీ..

ఆస్తి పన్ను క్రమం తప్పకుండా చెల్లించే వారికి ఈ 5 శాతం రాయితీ ఎంతో ఊరటనిస్తోంది. ఈనెల1 నుంచి నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. దీనికి సంబంధించిన ఆస్తిపన్ను మదింపు డిమాండ్ ఇంటి నంబర్లు వెబ్‌సైట్‌లో వచ్చేస్తోంది. అలాగే, మెయిల్, వాట్సాప్ మేసేజ్‌ల ద్వారా కూడా ఆస్తి పన్ను వివరాలను ఆయా పురపాలక సంఘాలు ఇంటి యజమానులకు పంపిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అంటే..మార్చి 2026 వరకు పన్ను మొత్తం చెల్లిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. బకాయిలు ఉన్నాయని పురపాలక శాఖ అధికారులు కూడా బలవంతం చేయరు. పురపాలక సంఘాల పరిధిలో ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. ఒక్కసారి పన్ను చెల్లిస్తే వచ్చే ఏడాది వరకు పన్ను చెల్లించాలనే ఆందోళన కూడా ఉండదు. ఆ తర్వాత చెల్లించే వారికి మాత్రం పన్ను మొత్తంలో ప్రతి నెలా 2 శాతం వడ్డీ భారం పడనున్నది.

కురుమ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తా

మల్లాపూర్: మల్లాపూర్ కురుమ సంఘం ఎన్నికల్లో బెల్లం బక్కయ్య 195 ఓట్లతో గెలుపొందారు. ఆదివారం మల్లాపూర్ బీరప్పగుడి దేవాలయంలో జరిగిన ఈ ఎన్నికలను బ్యాలెట్‌తో సంఘం సభ్యులు అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. సమీప అభ్యర్థి బండి లింగంకు 81 ఓట్లు, చిన్నంగి రాజుకు 34 ఓట్లు వచ్చాయి. 114 ఓట్ల మెజార్టీతో బక్కయ్య విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ఎల్లేందర్, సూర్ణం రాజేష్, మల్లేష్, కంది రాములు, నాగమల్లేష్, చిగుళ్ల మల్లేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమ కులస్తుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



మేడ్చల్‌లో పార్టీ ఆవిర్భావ వేడుకల్లో నాయకులు

మేడ్చల్‌రూరల్/మేడ్చల్: మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలు, మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్‌లో మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో శ్రేణులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. పలు వార్డుల్లో వార్డు అధ్యక్షులు, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని మినీ ట్యాంక్‌బండ్‌పై శ్రేణులు పార్టీ జెండాను ఎగరేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీధర్, నాయకులు మల్లికార్జున్ ముదిరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ పార్టీ జెండా ఆవిష్కరించగా జిల్లా నాయకుడు జగన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో..

కీసర: నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలతో పాటు, పలు గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నాగారం మున్సిపాలిటీలో నాగారం అధ్యక్షుడు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2 ఎంపీ సీట్లతో బీజేపీ స్థాపితం కాగా ప్రస్తుతం 28 రాష్ట్రాల్లో నిలిచిన స్థాయికి ఎదిగిందన్నారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్, అటల్‌బిహారీ వాజ్‌పేయ్ స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో స్థానిక సంస్థల్లో బీజేపీ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు మునిగంటి సురేశ్, లక్ష్మీవేణుగోపాల్, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, బలరాం, మల్లారెడ్డి, జంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వర రావు, కర్ర వెంకటేశ్వర్‌రావు, జూపల్లి నరేశ్, నాగరాజుయాదవ్, మహేందర్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, మధుగౌడ్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న శ్రేణులు



నాగారం మున్సిపాలిటీలో..